ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 25 జులై, 2024 | పేజీలు : 8

## తిరిగితేనే ప్రజా సమస్యలు వెలికి



వివరాలు మెయిన్‌లో...

# ఆర్‌కె గార్డెన్‌లో అక్రమ కట్టడాలు

### ఆర్‌డిఆర్ మార్నింగ్ వాక్‌తో వెలుగులోకి

### మున్సిపల్ అధికారులపై ఆగ్రహం



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట మున్సిపాలిటిలోని 27 వార్డు ఆర్‌కె గార్డెన్ అక్రమ కట్టడాలకు అడ్డాగా మారింది. ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాల సమీపం నుండి వెళ్లే ప్రధాన నాళా ఇక్కడి నుండే వెళ్తుంది. దీనికి సమీపంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు మరి కొంత దూరంలో ఎస్‌పి కార్యాలయం ఉండడంతో అనతికాలంలోనే అక్కడ భూముల ధరలు అమాంతం రెక్కలు వచ్చాయి. నిర్మాణ రంగం ఊపందుకుంది. ఈ క్రమంలో కొందరు అక్రమార్కులు నాళా భూములను కబ్జా చేసి నిర్మాణాలు జరుపుతున్నారు. ఇదే విషయం మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకర్గ కాంగ్రెస్ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో వెలుగు చూసింది. అక్కడే ఉన్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఈ అక్రమ కట్టడం ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సూర్యాపేట పట్టణంలో ఆర్‌కె గార్డెన్ ప్రాంతం గత రెండేళ్ళ క్రితం ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. భూముల ధరలు కూడా అంతత మాత్రంగానే ఉండేవి. ఒక పక్కా ప్రభుత్వ మెడికల్ కళాశాల మరోక పక్క ఇంజనీరింగ్ కళాశాల ఇంకో పక్కా నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ఏర్పాటు కావడంతో పాటు జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉండడంతో ఆ ప్రాంతంలోని భూములకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. గజం స్థలం రూ. 18వేల నుండి 25 వేల వరకు డిమాండ్ పలుకుతుంది. ఈ ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నుండి వచ్చే పంట వరద కాల్వతో పాటు సద్దుల చెరువు అలుగు నుండి వరద నీరు వచ్చే రెండు ప్రధానా నాళాలు ఉన్నాయి. ఈ రెండు ఒకే చోట కలిసి ఆర్‌కె గార్డెన్ నివాస ప్రాంతాల మధ్య నుండి వెళ్తుంది. ఈ నాళాకు ఇరువైపుల ఇండ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నిర్మాణాల్లో అత్యధికంగా నిబంధనలను అతిక్రమించి చేపట్టినవే. కొంత మంది మున్సిపాలిటి నుండి ఏలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతుండగా కొంత మంది మున్సిపల్ అనుమతులు తీసుకున్నా నాళాను కబ్జా చేసి ఇండ్లు నిర్మిస్తున్న పరిస్థితి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాళా పరివాహక ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే నీటి పారుదల శాఖ అధికారులతో ముందు ఎన్‌ఓసి పొందాల్సి ఉంది. తరువాయి 7లో

# సాగర్ నీటితో ఊరు చెరువులు నింపాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** సాగర్ ఎడమకాల్వ ఆయకట్టు గ్రామాల్లోని ఊర చెరువులను సాగర్ నీటితో నింపాలని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతాల్లోని గ్రామాల్లో చెరువులు పూర్తిగా ఎండిపోయాయని దీంతో గ్రామాల్లో బోర్లు,బావులు నీటిమట్టం పూర్తిగా పడిపో యి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకోసం సాగర్ నీటితో ఊర చెరువులను నింపితే గ్రామా ల్లో నీటినిల్వలు పెరిగి ప్రజలకు,జంతుజలాలకు ఉపయోగక రంగా ఉంటుందన్నారు.ఇప్పటికే తాగునీటి అవసరాల కోసం ఎడమకాల్వ ద్వారా నీటిని విడుదల చేసినప్పటికి గ్రామాల్లో ఉన్న పరిస్థి తులు అర్థం చేసుకోకుండా కొన్ని ప్రాంతాలకే నీటిని పరిమితం చేయడం సరైయనది కాదని మండలంలోని పలు గ్రామాల్లో ఇబ్బందులను పరిశీలించి గ్రామ ఊరచెరువులను వెంటనే నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

### కార్మికుల సమస్యలపై పరిష్కారానికి

# 26న 'చలో అసెంబ్లీ'

**ప్రజాపక్షం/డిండి :** భవన నిర్మాణ కార్మి కులు ఎదురుకొంటున్న సమస్యలపై ఈనెల 26న చలో ఇందిరా పార్క్ ధర్నా కా ర్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు సూచించారు. బు ధవారం డిండి మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరాలను సుందరంగా మారుస్తున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెల గాటమాడుతుందన్నారు. ఎన్నో సంవత్సరాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టా లను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి 44 కోడ్లన్నా చట్టాలను 4 కోడ్లుగా కుదించి కార్మికుల పొట్టను కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా మరణించిన కార్మికులకు రూ. 5లక్షలు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికునికి రూ. 10లక్షలు, పెళ్లి కానుక లక్ష, ప్రసుతి సహాయం రూ. 50వేలకు పెంచాలని, కార్మి కులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బూసిపాక లింగ మయ్య, ఏఐటీయూసీ నాయకులు విద్యాసా గర్, పట్టణ అధ్యక్షులు సాయిలు, నరసింహా, వెంకటయ్య, రాములు, పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించే మార్గాలపై ప్రణాళిక

**ప్రజాపక్షం/నల్లగొండప్రతినిధి :** ఖైదీలలో నైపుణ్యాలు అభివృద్ధి చేయటం ద్వారా ఉపాధి కల్పిం చే మార్గాలపై ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జైలు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా ఖారాగారాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఖారాగారంలోని అన్ని బ్యారెక్స్, వంటగది, స్టోర్ రూమ్ ,టాయిలెట్స్, కిచెన్, నర్సరీ, ఖార్ఖానా, మహిళ, పురుష బ్యారక్స్ అన్నింటిని తిరిగి పరిశీలించారు. అంతేకాక ఖైదీలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు .వంట సామగ్రిని తనిఖీ చేసి ,కొంత మంది ఖైదీలతో ముఖాముఖి మాట్లాడారు. క్షణి కావేశంలో తప్పుచేసి జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీ లు జైలు జీవితం అనంతరం పూర్తిగా మారిపోయి మం చిగా జీవించాలన్నారు. గంజాయి, ఫోక్సో, దొం గతనం కేసు లలో నిందితులుగా జైలుకు వచ్చిన వారితో ఆయన మా ట్లాడారు. గంజాయి తీసుకున్న తర్వాత మనిషికి జంతు వుకు తేడా లేకుండా పోతుందన్నారు. అందువల్ల యువత అలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉం డాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జైలు



సూపరింటెండెంట్ గదిలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వివిధ నేరాలు చేసి జైలుకు వచ్చిన ఖైదీలు మళ్ళీ తప్పులు చేయకుం డా మారే విధంగా వారికి కౌన్సిలింగ్ ఇయ్యాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా జైలు ఇన్చార్జి సూపరింటెండెంట్ అనిల్ కుమార్ ,డిప్యూటీ జైలర్లు ఎం. నరేష్, వై. వెంకట్ రెడ్డి ఉన్నారు.

**5 రూపాయల భోజనం పరిశీలన :** జిల్లా కేంద్రంలోని రైతు బజార్ పక్కన ఉన్న అన్నపూర్ణ క్యాం టీన్ ను బుధ వారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.భోజనం చేసేందుకు వచ్చిన కూలీలు, ఆటో రిక్షా నడిపేవారు, వివిధ ప్రాంతాల నుండి వివిధ ప నుల పై వచ్చిన వారితో జిల్లా కలెక్టర్ భోజనం ఎలా ఉందని ప్రశ్నించగా, భోజనం బాగుందని, కేవలం 5 రూపాయ లకే భోజనం సంతోషంగా ఉందని ప్రజలు తెలిపారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్:** పొదుపు సంఘాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అందించే చేయూతను సద్వి నియోగం చేసుకోని స్వయం శక్తితో ఎదగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో నెలవారిగా నిర్వహించే సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. మహిళల కోసం బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా ప్రభుత్వం కోట్ల రూపాయల రుణాలు అందజే స్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. మండలంలో 887 పొదుపు సంఘాలు ఉండగా 9350 మంది సభ్యులు 29 సంఘ బంధాల్లో కొనసాగుతు న్నారని చెప్పారు. వారిలో చురుకైన మహిళలను గుర్తించి వారికి బ్యాంకు లింకేజీ ద్వారా జీవనోపాధుల్లో భాగంగా పెరటి కోళ్ల పెంపకం, గేదెలు, ఫ్రౌల్టీ, చిన్న పరిశ్రమలు, ఎంటర్‌ప్రైజేస్, ఈ సేవ, నాటు కోళ్ల పెంపకం, వ్యవసా య యంత్రాల పరికరాల అద్దె నిర్వహణ లాంటి స్వయం ఉపాధి పనులు కల్పించడం జరుగుతుంద న్నారు. అన్నారం గ్రామానికి చెందిన మహి ళ ధనలక్ష్మీ పాల ఉత్పత్తి కేంద్రంపై వస్తున్న లాభా నష్టాలు తెలుసుకు న్నారు. ప్రభుత్వం పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. డిఆర్‌డిఓ పిడి మధు సూదన్ రాజు, ఎపిడి సురేష్, ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు, ఎంఈఓ ఎన్ రవి, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి నాగమణి, ఇన్ చార్జీ తహసీల్దార్ లాలు నాయక్, ఎఓ కృష్ణ సందీప్, ఎపిఎం అజయ్ నాయక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వరినాట్లు వేసి బిజెపి నాయకులు నిరసన

ప్రజాపక్షం/చండూరు : చండూరు మున్సిపాలిటీలో ఆగిన రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి ఆధ్వర్యంలో బుధవారం చండూరు మున్సిపల్ పట్టణంలోని కస్తాల ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలో వరి నారు నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. పందుల సత్యంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలు కావస్తున్నా నేటికి రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడం చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యపూరితమేనని అన్నారు. స్థానిక ఎంఎల్‌ఎ కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి మున్సిపాలిటీలోని రోడ్డు విస్తరణ నిర్మాణ పనులపై సమీక్ష చేసిన కూడా పనులలో ఇంత జాప్యం ఎందుకు జరుగుతందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గతంలో కూడా బిజెపి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ఆర్డీఓ కు, ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికి పనులు పూర్తి చేయకపోవడం వలన మున్సిపల్ ప్రజలు, ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, బొబ్బలశివ , అన్నెపర్తి యదగిరి,రావిరాల శ్రీనివాసులు, చిలుకూరి అశోక్, తిరిందాసు దామోదర్, ఇరిగి ఆంజనేయులు,



సోమ శంకర్, తడకమళ్ల శ్రీధర్, చనగాని శేఖర్, తిరందాసు శ్రీను, పేర్ల గణేష్, దోటి శివ, భూతరాజు స్వామి, కటికం నరేష్, గండు శ్రీకాంత్, వేణు, వెంకటేశం, మల్లేశం,రామకృష్ణ, ఓంకారం పాల్గొన్నారు.

# అధికార ప్రతినిధికి సన్మానం



ప్రజాపక్షం/మునుగోడు : మునుగోడు మండల కేంద్రానికి చెందిన మాదగోని నరేందర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికయ్యారు. బుధవారం మునుగోడు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెగుదాల లింగస్వామి గౌడ్,అక్కెన పల్లి సతీష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మచారి,కర్నాటి లింగయ్య,ఏర్పుల క్రాంతి కుమార్,దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్,తదితరులు పాల్గొన్నారు.

# పిఏపల్లి మానవ హక్కుల విభాగ అధ్యక్షునిగా హరి




ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి: పిఏపల్లి మండల కేంద్రానికి చెందిన శిరస్సు వాడ హరి ప్రసాద్ మానవ హక్కుల విభాగకి పిఏపల్లి మండల అధ్యక్షునిగా నియామకం అయ్యారు.ఈ మేరకు బుధవారం కొండమల్లేపల్లిలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి.రాథోడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ బాషా,జిల్లా అధ్యక్షులు బిక్షమయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. హరి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్‌పి

ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ బుధవారం సందర్శించారు. మొదట స్థానిక పోలీసు సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతుల వివరాలను సిఐ బీసన్న, యస్ఐ సంపత్ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు.రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాకప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు.హైవే వెంట దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహలకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. అక్రమ గంజాయి రవాణా



జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. పగలు,రాత్రి 24/7 పెట్రొలింగ్ బీట్లు నిర్వహించాలని పోలీసు సి బ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కి వస్తే తగు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలగజేసేల పని చేయాలని,అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు.

# సబ్సిడీ కింద కుట్టుమిషన్ల పంపిణీ



ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని కచలపురం గ్రామంలో ఫాదర్ అలెగ్జాండర్ ఫసల్ సహాయ సహకారాలతో మూడు నెలల నుండి గ్రామంలో గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలకు బుధవారం ఆ గ్రామంలో సుమారు పదివేల రూపాయలు విలువగల కుట్టుమిషన్లను సబ్సిడీ కింద 5000 రూపాయలకు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ అలెగ్జాండర్ ఫసల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఏదో వృత్తిపరంగా వెనకబడిన మహిళలు డెవలప్ కావాలని అందులో భాగంగానే ఈ గ్రామంలో సుమారుగా 30 మందికి మూడు నెలల నుండి శిక్షణ ఇచ్చామన్నారు. ప్రతి గ్రామ ప్రజలు ఇలాంటి శిక్షణ నేర్చుకొని తన కుటుంబాన్ని మహిళలు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురిజ రామచంద్రం, ట్రైనర్ పసల బ్రాంచెస్ ఎలిజబెత్,సబిత, వాణి, ప్రమీల, వసంత, స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మత్తు పదార్థాలు, సైబర్ మోసాలపై బుధవారం మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మెటిల్డా హైస్కూల్ విద్యార్థులకు కొండమల్లేపల్లి సర్కిల్ సిఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అవగాహన కల్పించారు. సిఐ ధనుంజయ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లకు, మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యలు తక్షణమే పరిష్కారం




ఎస్‌పి శరత్ చంద్ర పవార్

* మీట్ యువర్ ఎస్‌పికి విశేష స్పందన
* సుదూర ప్రాంతాల ప్రజలకు మండల స్థాయిలోనే పరిష్కరించే దిశగా చర్యలు

ప్రజాపక్షం/నందికొండ : నాగార్జున సాగర్ పోలీసు స్టేషన్లో బుధవారం నిర్వహించిన మీట్ యువర్ ఎస్‌పి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ పిర్యాదారులతో తమ సమస్యల పట్ల నేరుగా మాట్లాడి పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని దీని కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రతి వారానికి ఒక సారి మండల పోలీస్ స్టేషన్లో మీట్ యువర్ ఎస్‌పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి వెంట మిర్యాలగూడ డివిసెపి రాజశేఖర్ రాజు, విజయపురి సర్కిల్ సిఐ బీసన్న ఎస్ఐ సంపత్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వెంకటేశ్వర విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/చింతపల్లి : మహాత్మగాంధీ యూనివర్సిటీ వెలువర్చిన డిగ్రీ ప్రథమ, ద్వితీయ తృతీయ ఫలితాలలో గొడకొండ్ల వెంకటేశ్వరనగర్ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. గుర్రం దివ్య బిజెడ్‌సిలో 9.76 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. నూకల ప్రేమలత బికాం కంప్యూటర్‌లో 9.56 మార్కులు సాధించి ఆ గ్రూపులో టాపర్‌గా నిలిచారు. దోరపల్లి అఖిల 9.52 మార్కులతో బిఎస్‌సి ఎంపిసిలో టాపర్‌గా, బోడ పుష్పలత 9.28 మార్కులు సాధించి బిఏలో టాపర్‌గా నిలిచారు. డిగ్రీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్అంబటిజైపాల్‌రెడ్డి,నరసింహా,అభినందించారు.

# లారీ ఢీకొని మహిళ మృతి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రం లోని చౌరస్తాలో లారీ ఢీకొని రామునిగుండ్ల తండాకు చెందిన రమావత్ చిన్ని(42) అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం రా మునిగుండ్ల తండాకు చెందిన రమావత్ చిన్ని దర్వేశిపురంలో జరుగుతున్న బంధువుల శుభకార్యానికి వెళ్లేటందుకు మల్లేపల్లి చౌరస్తాకు వచ్చి రోడ్డు దాటుతు ఉండగా దేవరకొండ వైపు నుండి అతివేగంగా వచ్చిన లారీ ఆమెను ఢీకొనడంతో చిన్ని తలకు తీవ్ర గాయాలై చనిపోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మల్లేపల్లిలో జెడ్‌పి సిఇఒ ప్రేమ్‌కరణ్‌రెడ్డి పర్యటన



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: నల్గొండ జిల్లా జెడ్పి సిఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా డిఈవో బిక్షపతి బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించారు. పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు.ప్రేమ్‌కరణ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కొండమల్లేపల్లిలో 1200 మంది విద్యార్థులు గల జెడ్పి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర ఆదేశాల మేరకు సందర్శిస్తున్నామని తెలిపారు. లైబ్రరీ ఏర్పాటు చేస్తామని విద్యార్థులకు తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్, గర్భిణీలకు సంబంధించిన ఆపరేషన్ మెటీరియల్‌ను పరిశీలించి, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడివో రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, డా. ఉషారాణి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ మంగ్యానాయక్ పాల్గొన్నారు.

# ఇది కుర్చీ కాపాడుకునే బడ్జెట్

ప్రజాపక్షం /నల్లగొండ : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని తెలంగాణ అభివృద్ధికి ఏమాత్రం నిధులు ఇవ్వకుండా కక్ష కట్టిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు.బిఆర్ఎస్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో నాలుగు పార్లమెంట్ సభ్యులుంటే ఇప్పుడు ఎనిమినిది మందిని గెలిపిస్తే రాష్ట్రానికి ఏమొరిగిందని విమర్శించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండికూడా ఏమిచేయలేక పోయారని అన్నారు. ఓ పక్క 16 మంది పార్లమెంట్ సభ్యులతో చంద్రబాబు విభజన హామీలు నెరవేర్చు కుంటుంటే కేంద్ర ప్రభుత్వం తో రాసుక పూసక తిరిగిన రేవంత్ రెడ్డి ఏమి సాధించారో తెలంగాణ ప్రజలకు తెలియజేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తన అధికారం నిలుపుకోవడానికి కొన్ని రాష్ట్రాలకు మాత్రమే భారీగా నిధులు కేటాయించి పక్ష పాతంగా వ్యవహరించిందని ఆరోపించారు.తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి ఇక్కడ పారిశ్రామికాభివృద్ధికి, వరంగల్ లో రైల్వే కోచ్ ఫ్యాక్ట రీ, నవోదయ పాఠశాలలు,పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ను జాతీయ ప్రాజెక్టు గా గుర్తించక పోవడం..లాంటి ప్రాజెక్టు లను కేంద్రం చేపట్టక పోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే తాము చూస్తూ కూర్చోమని హక్కుల సాధనకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.



**✻ కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ వేడుకలలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, మాజీ ఆర్ఓ మాలే శరణ్యా రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులురేగట్ల మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మాజీ ఎంపిపికరీం పాషా, తండు సైదులు గౌడ్, బక్క పిచ్చయ్య, నారబోయిన భిక్షం, జమాల్ ఖాద్రి,కొండూరి సత్యానారాయణ, దోటి శ్రీనివాస్,వనపర్తి జ్యోతి, మారగోని గణేష్ భువనగిరి దేవేందర్, దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రషర్ మిల్లులో విచారణ చేసినఆర్‌డిఓ



ప్రజాపక్షం/మోతె: మండల పరిధిలోని రాఘవాపురం గ్రామ పరిధిలోని తక్షు స్టోన్ క్రషర్‌లో బ్లాస్టింగ్ చేయడంతో సమీప పంట పొలాలు పాడవుతున్నాయని రైతు పజ్జూరి శేషగిరి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాలతో సూర్యాపేట ఆర్‌డిఓ ఆర్ వేణు మాధవరావు బుధవారం క్వారీ చుట్టు పక్కల పంట పొలున్న రైతులను విచారణ చేశారు. రైతుల నుండి స్వీకరించిన వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. తహసీల్దార్ సంఘమిత్ర, ఆర్ఐలు మన్సూర్, అలీ, నిర్మల, రైతులు ఉన్నారు.

## గ్రామస్తుల నిరసన



ప్రజాపక్షం/తిరుమలగిరి: ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తమ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధులన్నీ బురదమయం కావడంతో నడవలేని పరిస్థితి నెలకొందని తొండ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రజలు రోడ్లపై నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ గత పాలకులు తమ గ్రామాన్ని పట్టించుకోలేదన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ గ్రామంలో సిసిరోడ్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి రవి, ప్రవీణ్, సురేష్, సోమయ్య, జయమ్మ, వెంకటయ్య, గిరి, శారద, పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపిఓగా దినాకర్ బాధ్యతలు స్వీకరణ



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: భువనగిరి ఎంపీఓగా దినకర్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజపేట మండలం నుంచి భువనగిరికి బది లీపై వచ్చారు. ఇక్కడ ఎంపిఓ పనిచేస్తున్న అనురాధ బదిలీపై వెళ్లారు.

## రేపటి నుండి మున్సిపాలిటీలలో ఇంటింటి జ్వరసర్వే

ప్రజాపక్షం /నల్లగొండ : మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించి విధులకు సక్రమంగా హాజరు కావాలని ఈనెల 26 నుండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటి జ్వర సర్వే లో భాగంగా తక్షణమే మెప్మా సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేయాలని ,ఈ బృందాలకు గురువారం శిక్షణ ఇవ్వాలని, శుక్రవారం నుండి సర్వే ప్రారంభించాలని అన్నారు. మహిళా శక్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, యూనిట్లు విజయవంతంగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలని, ముందుగా యూనిట్ల ఏర్పాటుపై విశ్లేషణ చేయాలని ,వాణిజ్య ప్రదేశాలలో మహిళ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ,అన్ని మున్సిపాలిటీలలో కనీసం ఒక్క క్యాంటీన్ అయిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర,డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్లు,డిపిఎం మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.



## సమస్యల పరిష్కారం పిఆర్‌టియు టిఎస్‌తోనే సాధ్యం

ప్రజాపక్షం/నాంపల్లి : ఉపాధ్యాయుల హక్కుల కొరకు, సంక్షేమం కొరకు అనేక జీవోలు తెచ్చిన ఘనత పిఆర్‌టియూటిఎస్ మాత్రమే దక్కుతుందని పిఆర్‌టియూటిఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్ అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్, కేజిబివి పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రమోషన్లు,ట్రాన్స్‌ఫర్లను ప్రభుత్వంను ఒప్పించి ఇప్పించడంలో కీలక పాత్ర సంఘం పోషించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే మోడల్ స్కూల్, కేజీబివి పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పిఆర్‌టియూటిఎస్ పరిష్కరిస్తుందని అన్నారు. గతంలో మెరగైన పిఆర్‌సి సాధించడంలో సంఘం పాత్ర ఉపాధ్యాయులోకానికి తెలుసు అని, మున్ముందు కూడా మంచి పిఆర్‌సిని, పెండింగ్ డిఏలను సాధించుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బిక్షంగౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యుగేందర్, మండల అధ్యక్షులు రఘువర్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర, జిల్లా మండల బాధ్యులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్ కుమార్, నరేందర్, కిరణ్, లక్కు, వెంకన్న, కోటేశ్వర్ రావు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్లో తెలంగాణకు తీవ్రస్థాయిలో అన్యాయం



ప్రజాపక్షం/కోదాడ : పార్లమెంట్‌లో బిఆర్ఎస్ ఎంపిలు లేకపోవడం వలన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్రస్థాయిలో అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు పిచ్చిపాల వేణుయాదవ్ స్పష్టం చేశారు.బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికి బిఆర్ఎస్ పాలన హయాంలో అప్పటి సిఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంపిలు పార్లమెంట్‌లో మాట్లాడి హక్కులు సాధించుకున్నారని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు కలిపి 16 మంది ఎంపిలు ఉన్నప్పటికి రాష్ట్రానికి ఒరిగేందేమీలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం కాంగ్రెస్,బిజెపి పార్టీల ఎంపిల అసమర్థతను తెలియజేస్తుందన్నారు. సంకీర్తన ప్రభుత్వాలలో ప్రాంతీయ పార్టీల మద్దతు తప్పనిసరిగా అర్థమవుతుందని, గత లోకసభ ఎన్నికల్లో ఉద్యమనేత కేసీఆర్ పదే పదే ప్రజలకు వివరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులోనైనా బిఆర్ఎస్‌తోనే రాష్ట్ర హక్కులు సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిందని ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తే చర్యలు




ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పట్టణంలో హిజ్రాలు షాపుల వద్ద, ఫంక్షన్ హాల్‌లో శుభకార్యాల వద్ద, ఇండ్ల వద్ద జరిగే కార్యాల వద్ద ప్రజలను ఇబ్బంది పెట్టి డబ్బుల వసూలు చేస్తే అలాంటి హిజ్రాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హిజ్రాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని హెచ్చరించారు. మండల ప్రజలను హిజ్రాలు ఎవరైనా ఇబ్బంది పెడితే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

## బడ్జెట్‌లో విద్యకు మొండి చేయి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : కేంద్ర బడ్జెట్‌లో భాజపా ప్రభుత్వం విద్యకు మొండి చేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రస్తావనలో టీచర్ పోస్టుల భర్తీ, గ్రంథాల నిధులు, నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు ఎ లాంటి నిధులు ఇవ్వకుండా కోతలు విధించిందని విమర్శించారు. విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబు తున్నా కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయి చకపోవడం విడ్డూరమన్నారు. నూతన విద్యా విధానం అమలు చేయాలంటే అధిక నిధులు అవసరం ఉన్న జిడిపిలో 6శాతం, కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని అన్నారు.

## స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/గుండాల: దివ్యాంగులను కించపరిచే విధంగా తన సోషల్ మీడి యా అకౌంట్‌లో పోస్ట్ పెట్టి న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హెల్పింగ్ సొసైటి అధ్యక్షు లు సింగారం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలవంతులతో పోటీ పడలేని బలహీనులకోసమే రిజర్వేషన్లు కల్పి ంచారని, సమాజంలో అనేక విషయాలలో అసమానతలు ఉన్నాయని, అందుకు అందరు సమానంగా జీవించాలనే లక్ష్యంతో కొన్ని అదనపు అవకాశాలు కల్పించడం జరిగిందని, ఉన్నత విద్యను అభ్యసించిన ఆమెకు వీటిపై అవగాహన లేకపోవడం బాధాకరం అని అన్నారు. 2016 దివ్యాంగుల సమానత్వ చట్టం ప్రకారం ఆమెపై చర్యలు తీసుకోవాలని లేకుంటే దివ్యాంగులందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/గుండాల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డిఎంహెచ్‌వో యశోద అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, చేతులను పరిశుభ్రంగా కడిగి గోరువెచ్చని నీటిని త్రాగాలని సూచించారు. ప్రజలు దగ్గు, జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ సుమన్ కళ్యాణ్, పిహెచ్‌సి వైద్యులు డా. హైమావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఏవైతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందో ఆహామీలను నెరవేర్చలేక సిఎం రేవంత్‌రెడ్డి కేంద్రం మీద నిందలు వేస్తున్నారని జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గసభ్యులు,కేరళ రాష్ట్ర బిజెపి ఇంచార్జి గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌పై సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరును ఎండగట్టారు. కేంద్రం బడ్జెట్ విషయంలో తెలంగాణకు అనేక రకాలుగా అభివృద్ధి, సంక్షేమంలో మంచి బడ్జెట్‌ను అందచేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలతో రైతులను,మహిళలను,కర్షకులను మభ్యపెడుతున్నారని అన్నారు.కొత్త రేషనకార్డులు ఇవ్వకుండా ప్రతి పథకానికి రేషన్‌కార్డు లింకు పెట్టి మాయ చేస్తున్నారన్నారు.సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల వెంకటేశ్వ ర్లు,బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పార్ధనబోయిన విజయ్ కుమార్, గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కొణతం నాగిరెడ్డి, పల్లెపంగ వీరబాబు, జూలూరి అశోక్,తాళ్ల నరేందర్‌రెడ్డి, కడారి ఎల్లయ్య,ఆకుల జగతయ్య,బైరెడ్డి బక్కిరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, మంద లాజర్, చింతలచెరువు సతీష్, కాల్వ సైదుల, నాగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, నరి నాయక్, కొణతం కిరణ్, పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో సత్తా చాటిన భారతీ కళాశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని గొడకొండ్ల వెంకటేశ్వరనగర్ భారతీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల విడుదలయిన డిగ్రీ ఫలితాలలో అద్భుత ప్రతిభను చాటారు. డిగ్రీ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ సెమిస్టర్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారని ఆ కళాశాల ప్రిన్సిపల్ సూదినమోని హన్మంతు యాదవ్ తెలిపారు. బిఎస్‌సి బిజెడ్‌సిలో ఎరుకలి రేణుక 9.70, కీలుకత్తుల ప్రేమలత 9.36,కర్నాటి ప్రత్యూష 9.08, సిహెచ్ శృతి 9.04, గాదె జ్యోతి, గడ్డం చామంతి, గడేల స్వాతి 9.0 గ్రేడ్ సాధించారు. అదే విధంగా బిఎస్‌సి ఎంపిసిలో రౌత్ శిరీష 9.36, శీలం శ్రీజ 9.04 జిపిఏ ను సాధించగా బికాం సిఎలో ఫరాత్ 9.70, పచ్చిపాల పవన్, ఏలూరి ప్రసాద్, స్వామి, అంజలి, లక్ష్మి, దీపిక 8.50జిపిఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది. భారతి అంటే నమ్మకం భారతీ అంటే విశ్వాసం అని ప్రిన్సిపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ కడారి ఆంజనేయులు, డైరెక్టర్ ధనలక్ష్మి, సిబ్బంది గిరిప్రసాద్, నరసింహా, రమేష్, జంగయ్య, వెంకటేష్, ఏడుకొండల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టాస్క్‌శిక్షణతో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి



**ప్రజాపక్షం/కోదాడ :** టాస్క్ శిక్షణలో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాల అభివృద్ధి జరుగుతుందని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుంగటి నాగ్వేరరావులు అన్నారు.బుధవారం కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ శిక్షణా తరగుతలు ప్రారంభించి మాట్లాడారు. ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు ఈ సామర్థ్యాలు ఎంతో కీలకమన్నారు. ఉన్నత సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదప డుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ డాక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కళాశాల యజమాన్యం కల్పిస్తున్నటాస్క్ శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాస్క్ ట్రైనర్ సతీష్ మాట్లాడుతూ ఫ్రెంట్, డెవలప్‌మెంట్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరక్టర్ డా.సిహెచ్ నాగార్జున రావు, ఏవోకృష్ణారావు,హెచ్‌వోడి పాల్గొన్నారు.

## శివారు ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** శివారు ప్రాంతాల్లో నెలకోన్న సమస్యలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి పరిష్కరించేలా కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 8,9 వార్డుల్లో ఆమె పర్యటించారు. ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మురుగునీరు, వర్షపునీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలో నెలకోన్న సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు సురేష్, సిహెచ్ శివప్రసాద్, ఎర్ర వీరయ్య, మచ్చ రాము, బొడ్డు దుర్గయ్య పాల్గొన్నారు.

## రుద్రవెల్లి మూసి కాలువ బ్రిడ్జి పరిశీలన



**ప్రజాపక్షం/యాదాద్రి :** బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామం వద్ద మూసీ కాలువ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పరిశీలించారు. ఎప్పటికప్పుడు ప్రవాహ ఉధృతిని గమనించాలని, నీటి ప్రవాహం పెరిగితే వెంటనే వాహనాలు, వ్యక్తుల రాకపోకలు జరగకుండా చూడాలని, బారికేడింగ్, ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని, 24 గంటలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మంతపురి శ్రీధర్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డిలను కలెక్టర్ ఆదేశించారు.


## డిగ్రీ ఫలిత్లాల్లో త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థుల హవా



**ప్రజాపక్షం/కోదాడ :** మహాత్మగాంధీ యూనివర్సిటి ప్రకటించిన సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలు సాధించారు.కళాశాలకు చెందినఆర్.భాగ్యలక్షీ ద్వితీయ సెమిస్టర్‌లో 10/10 జిపిఏ గ్రేడ్, చతుర్ధ సెమిస్టర్‌లో ఎం.డి దానిష్ ఉజ్మా 9.88,అరవ సెమిస్టర్‌లో దొంగరి స్వప్తి 9.52,కొండా ప్రసన్న 9.48 జిపిఏ గ్రేడ్‌లు సాధించారు.ఈ సందర్భంగా బుధవారం త్రివేణి డిగ్రీ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంతవెంకటరెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై విచక్షణారహితంగా దాడి

**ప్రజాపక్షం/కోదాడః** మండలంలో ఉన్న చాలా మంది విద్యార్థులు కోదాడలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. పట్టణంలోని గ్రేస్ వ్యాలువ్ ఐడియల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ మైమూన బషీర్ బుధవారం వైట్ యూనిఫామ్ వేసుకుని రాలేదని ఆరవతరగతికి చెందిన పాపను విచక్షణ రహితంగా దాడిచేయడం జరిగింది.దీంతో కర్రకు ఉన్న పేడ్ ముక్క ముక్కలు పాప చేతికి గుచ్చుకునిపోయి ఉదయం నుండి భయపడుతూ స్కూల్లో ఉన్నప్పటికి ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు చెప్పిన ఇంకా ఎవరు నుండి అయిన నాకు ఫోన్ వచ్చిన ఇంతకు మించిన పనిష్మెంట్ ఉంటుందని బెదిరింపులకు పాల్పడింది.పిల్లలకు బెదిరింపులు చేస్తూ కఠినమైన చర్యలు తీసుకుంటూ వారికి పాఠశాలపై మమకారాన్ని తగ్గిస్తూ వారికి పాఠశాలంటే భయం వచ్చే విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ఏది ఏమైనా ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పకపోతే వారిని భయాందోళన గురిచేసిన ఎటువంటి సమాచారాన్ని కూడా ఇంటికి తెలపకుండా పిల్లలను వేధిస్తే రేపటి సమాజంలో కూడా వారు వదిలేస్తారు అని తల్లిదండ్రులు బాధపడుతున్నారు.



## జిల్లాస్థాయి భజన పోటీలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఆగస్టు 23,24 తేదీల్లో రెండు తెలుగు రాష్ట్రాల కళోత్సవ జాతరలలో భాగంగా జిల్లాస్థాయి భజన పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీ అన్నమయ్య భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య అన్నారు.బుధవారం భజన పోటీల కరపత్రం విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 25వ తేదీ ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు భజన పోటీలు నిర్వహిస్తామని పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.6వేలు,ద్వితీయ బహుమతి రూ.5వేలు, తృతీయ బహుమతి రూ.4వేలు, చతుర్ధ బహుమతి రూ.3వేలు, పంచమ బహుమతి రూ.2వేలు అందిస్తామన్నారు.భజన పోటీలలో పాల్గొనదలచిన వారు రూ.100 లు ప్రవేశరుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. భజన పోటీల పేర్ల నమోదుకు పోటీల ఆర్గనైజర్ చప్పిడి భిక్షం 9441562007ను సంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు,ఉత్సవ నిర్వాహకుడు దొంతగాని సత్యనారాయణ,జొన్నలగడ్డ గోవిందు,ఆకుల రాము పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ సభ్యత్వ నమోదు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** టిఎస్ యూటిఎఫ్ సభ్యత్వ నమోదును సీనియర్ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువుభత్యాలను విడుదల చేసి 30శాతం ఫిమెంట్ పిఆర్సీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జహూర్‌అలం,లక్ష్మి కాంత్, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఏ.రాజశేఖర్‌రెడ్డి, వి.రామకృష్ణ, చిక్కుళ్ల గోవిందు,బొల్లం వెంకటేశ్వర్లు, ఏ.పూర్ణచందర్‌రావు,సుందర్‌రావు,చంద్రశేఖర్,రణబోతు ప్రభాకర్ రెడ్డి, రేపాకుల రామకృష్ణ,శ్రీనివాసరెడ్డి,వీరస్వామి,జెట్టి కమల, ఇందిరాల జ్యోతి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



**చివ్వేంల:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంలో పిఆర్‌టియుటిఎస్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డిలు అన్నా రు. బుధవారం మండలంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కళారాణి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కందుకూరు శివశంకర్, డి మహేష్ యాదవ్, కాజా ఖలీల్ అహ్మద్ ఖాన్, పానుగంటి ప్రతాప్, బండారు చంద్రారెడ్డి, దేగల కృష్ణ, ప్రమీల, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## గుర్రం జాషువా 54వ వర్ధంతి



**ప్రజాపక్షం/హుజూర్ నగర్:** ప్రముఖ కవి గుర్రం జాషువా 54వ వర్ధంతిని బయ్యారపు రామారావు అధ్య క్షతన బుధవారం ఘనంగా నిర్వహిం చా రు. జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చా రు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సం ఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాతంగి ప్రభాకర్‌రావు, కౌన్సి లర్ కస్తాల శ్రావణ్‌కుమార్‌లు మాట్లాడారు. చింత్రియాల నా గయ్య, యడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, మేళ్లచెర్వు లక్ష్మ య్య,కస్తాల రాఘవులు,మేరిగవీరబాబు, నాగార్జున,ప్రసాదరావు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయాలుగా సంక్షేమ హాస్టల్స్

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ ను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి బాలుర హాస్టల్ కి సొంత భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని వెంటనే సొంత భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ మర్రిగూడ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని, గదులలో లైట్స్, ఫాన్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, దుప్పట్లు ప్లేట్లు పెట్టెలు వెంటనే అందించాలని, మంచినీటి కోసం వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బెస్ట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోఆందోళన చేస్తామని అన్నారు.హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులు ప్రవీణ్ అన్నపాక అనిల్, వెంకటేష్ కిరణ్,హనుమంతు,మహేష్ ఉన్నారు.

# కబేళాకు తరలిస్తున్న ఆవులను పట్టుకున్న పోలీసులు

## డిసిఎం డ్రైవర్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** కబేళాలకు తరలిస్తున్న ఆవులను చౌటుప్పల్ పోలీసులు బుధ వారం మండలంలోని తుఫ్రాన్‌పేట గ్రామం వద్ద పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివ రాల మేరకు ఆంధ్రపదేశ్‌లోని గుంటూరు నుండి హైద్రాబాద్‌లోని కబేళాలకు అక్రమంగా డిసిఎంలో 44ఆవులను,32ఎడ్లను తరలిస్తున్నారు. పక్క సమాచారం మేరకు తుఫ్రాన్ పేట గ్రామం వద్ద తనీఖీలు చేస్తుండగా డిసిఎం ను ఆపి చూడగా ఆవులు, ఎడ్లను తాళ్ళతో కట్టేసి తీసుకేళ్తున్నారు. అక్రమంగా కబేళాకు తరలిస్తున్న డిసిఎం డ్రైవర్ నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం అయిటిపాములకు చెందిన ఆరకటి సాయికృష్ణ(32) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,మరోకరు పరారీలో ఉన్నట్లు సిఐ ఆశోక్‌రెడ్డి తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

## చౌటుప్పల్ కోర్టు ఏదుట ధర్నా చేసిన న్యాయవాదులు



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటు చేస్తూ జారీ చేసిన జిఓ50 ని రద్దు చేయాలని కోరుతూ చౌటుప్పల్ కోర్టు ఏదుట ధర్నా చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో రెండో పెద్ద రెవిన్యూ డివిజన్‌గా చౌటుప్పల్ ఉందని అన్నారు. పోలీస్ ఎసిపి కార్యాలయం కూడ ఉందని తెలిపారు. చౌటుప్పల్ కోర్టులో కక్షిదారుల సంఖ్య భారీగా 60 శాతం కేసులు ఉంటున్నాయని,40శాతం ఉన్న రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని అన్నారు.కక్షిదారులకు సత్వర న్యాయం జరగాలంటే చౌటుప్పల్‌లోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. మూడు రోజుల పాటు కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు,ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయకార్యదర్శి జెల్లా రమేష్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, న్యాయవాదులు అల్లి స్వాతి, శేఖర్, శ్రీశైలం, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమొని శ్రీనివాస్, తడక మోహన్, బాల్య వెంకటచలపతి, వాకిటి నర్సింహ్మారెడ్డి,ఎండి. ఖయ్యూం, శ్రీకాంత్,భరత్ తదితరులు పాల్గోన్నారు.

# స్పెషలాఫీసర్ల పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలానికి ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. కానీ ఏ స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీకి వెళ్లి ఇటీవల కురుస్తున్న వర్షాల దృశ్య పారిశుధ్యం పై పరిశీలించిన పాపాన పోలేదని సిపిఐ మండల కార్యదర్శి మాజీ సర్పంచ్ దుబ్బాక భాస్కర్ అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కాలనీలలో మురికి కాలువలు, రోడ్ల వెంబడి ఇండ్ల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత స్పెషలాఫీసర్లపై ఉందని మాట్లాడారు. ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉంటే వాటి ద్వారా వ్యాధులు ప్రబలుతాయని దోమల వృద్ధి చెంది రోగాల బారిన పడే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జాగ్రత్తలు వాటి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని మండల వైద్యాధికారిని కోరారు.

# నిధులైన తెండి.. రాజీనామా అయిన చేయండి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** బీజేపీ, కాం గ్రెస్ పార్టీలకు తెలంగాణ రాష్టంన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన లేదని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొండ మ్యాప్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం నిధుల కిటాయింపులో మొండి చేయి చూపిందని అన్నారు. తెలంగాణకు నిధులు సమకూర్చటంలో తెలంగాణ బిజెపి నాయకులు విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని బీజేపీ మోడీకి, కాంగ్రెస్ ఆంధ్ర చంద్రబాబుకు తాకట్టుపెట్టాయన్నారు. తెలంగాణకు మొదటి నుండి వ్యతిరేకి అయిన చంద్రబాబు కేంద్రంలో మోడీని, ఇక్కడ రేవంత్ రెడ్డిని ఒప్పించి, కెసిఆర్ మీదకోపంతో తెలంగాణరాష్టాన్ని ఆగం చేయడానికి సిద్ధమాయ్యడు అని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీని ఓడించిన తెలంగాణ ప్రజలు ఎం కోల్పోయామో అర్థం చేసుకున్నారని, ప్రస్తుతం సర్పంచ్ ఎలక్షన్లు పెడితే ఓడిపోతారని భయంతోనే కాంగ్రెస్ ప్రభు త్వం వాయిదాలు వేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి 10 పార్లమెంట్ స్థానాలు ఇస్తే పరిస్థితి ఇంతహీనంగాఉండేది కాదన్నారు. నిజంగా ఆ రెండు జాతీయపార్టీలకు తెలంగాణ ప్రజలపట్ల చిత్తశుద్ధి వుంటే, కొట్లాడి నిధులు తేవాలని అన్నారు. చేతకాకపోతే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడి పదవుల అనుభవిస్తున్న నాయకులు పదవులకోసం పెదవులు మూసుకొని, కూర్చుంటే తెలంగాణ ప్రజలచేతుల్లో మీకు పరాభవం తప్పదన్నారు.

# డిఎస్ఆర్ పద్ధతిపై రైతు అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/రామన్నపేట:** మండలంలోని కక్కిరేణి గ్రామంలో భారతీయ వరి పరిశోదన సంస్థ, సేవా స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ, సీఎస్ఆర్ ఫండ్ సహాయంతో వరిలో నేరుగా విత్తే విధానంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముక్కాముల రవిఅధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేవా స్పూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ జి.రత్నాకర్ మాట్లాడుతూ గ్రామంలో రైతులందరు వెదజల్లే పద్ధతి ద్వారా 85మంది రైతులు దాదాపు 300 ఎకరాల్లో సాగు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఖర్చు తోఎక్కువ ఆదాయంపొందే మార్గాలను రైతులు ఎంచుకోవాలన్నారు. శాస్త్రవేత్తలు చిల్ల వెంకన్న చల్లిన వరి పొలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మంగళ్‌దీప్‌టుటి రైతులతో మాట్లాడి వరిలో వచ్చే సమ్యలను, పాటించాల్సిన మెళకువులను వివరించారు. అనంతరం భూసార పరీక్ష చేసే కిట్‌ను రైతులకు అందచేశారు. కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మహేంద్రకుమార్, శాస్త్రవేత్త మిలన్‌జ్యోతికోన్వర్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, నాయకులు పిట్ట రాంరెడ్డి, వేముల సైదులు, ముద్రబోయిన శ్రీశైలం, కిషన్‌రావు, కమలాకర్, దుఖేందర్, వెంకన్న, మురళీకృష్ణ, రమేష్, మల్లేష్, పాల్గొన్నారు.

# వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు ఆహ్వానం



**ప్రజాపక్షం/(నల్లగొండ)తిప్పర్తి:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ వృత్తివిద్య సర్టిఫికేట్ కోర్సులకు 202425 సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిరి ల్యాండ్ సర్వేయర్ ఫ్రీ ప్రైమరీ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ కోఆర్డినేటర్ మల్లికంటి శ్యామ్ తెలిపారు. తిప్పర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవా రం ఆయన మాట్లాడారు. తమ ఇన్స్టిట్యూట్లో ల్యాండ్ సర్వే యర్ ఆరు నెలలు, ఎలక్ట్రికల్ టెక్నికల్ 6 నెలలు, ఫోర్ వీలర్ టెక్నికల్ 12 నెలలు, నర్సింగ్ 12 నెలలు, ల్యాబ్ టెక్నీషియన్ 6 నెలలు, ఫార్మసీ అసిస్టెంట్ 6 నెలలు మొదలైన కోర్సులకు అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పదో తరగతి ఉత్తీర్ణులు, ఆపైన చదివిన వారందరికీ అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ సర్వేయర్ కోర్సులకు ఇతర పైన తెలిపిన కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.వివరాలకు రామగిరి లోని తమ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ను సంప్రదించాలని కోరారు. ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.పూర్తి వివరాలకు 630562 7931, 9666146570 కు సంప్రదించాలన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల నరసింహ, రాములు, లక్ష్మ ణ్, స్వామిల తల్లి పిచ్చమ్మ మరణించడంతో స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు పసుల పిచ్చమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాలతో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహచారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న, ముదిరాజు సంఘంగౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి రోడ్‌కు రక్షణ కంచే



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని మానాయికుంట, గురజాల మధ్యలో మూసీవాగుపై నిర్మించిన నూతన బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్‌కు రక్షణ కంచే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. బ్రిడ్జిని గత ప్రభుత్వంలో ప్రారంభోత్సం చేసిన నేటివరకు అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా రక్షణ కంచే ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగునోనని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వాహనాలు రవాణా పెరిగింది. వాహనాలు అదుపుదప్పి రోడ్ కిందికి వెలితే పెను ప్రమాదాలు జరగకుండా రక్షణ బారీకేడ్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే బ్రిడ్జి పైన పొడవునా ఇరువైపులా అప్రోచ్ రోడ్ వరకు ఇరువైపులా కరెంటు వీరు ధీపాలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# పిడిఎస్‌యు మాజీ నాయకులు అరెస్ట్


**ప్రజాపక్షం/చౌటుప్పల్:** పెండింగ్‌లో ఉన్న విద్యార్డుల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని పిడిఎస్‌యు ఛలో అసెంబ్లీ ముట్టడికి బుధవారం ఇచ్చిన పిలుపులో భాగంగా పిడిఎస్‌యు మాజీ నాయకులు తుపాకుల ముత్యాలు, బొల్లోజు సందీప్ లను చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

# జీతాలు లేక గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: గత కొన్ని నెలల నుండి గ్రామపంచాయతీ కార్మికులు జీతాలు లేక ఆవేదన చెందుతూ నిరసనగా బుధవారం మండల వ్యాప్తంగా కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చి ఏడు నెలలు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికులు ఆవేదన చెందుతూ మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఏడు ఎనిమిది నెలల నుండి జీతాలు తీసుకోలేక పెండింగ్లో ఉన్నాయని దీంతో కార్మి కులు తీవ్ర ఆందోళన చెంది ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందనీ అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు డబ్బులు లేకపోవడంతో భిక్షాటన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు సుక్క కిష్టయ్య, బాబు, శంకరయ్య, ఏర్పుల నర్సింహ, సుక్కపద్మ, హంసమ్మ, ఇంద్రమ్మ, కోట జయమ్మ, పొట్ట పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్



ప్రజాపక్షం/యాదాద్రి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం అమర్యాద పూర్వకంగా అసెంబ్లీలో కలిశారు. రుణమాఫీ చేసిన సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర శాసనసభలోని మంత్రులకు, సభ్యులకు, ఇతరులకు బుధవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఇతర పార్టీ ప్రజాప్రతినిధులకు, పోలీసులకు, అసెంబ్లీ స్టాఫ్, జర్నలిస్టులకు స్వామి వారి లడ్డు ప్రసాదం పంపిణీ చేసారని అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన, రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందన్నారు. రుణమాఫీ చేయడంతో రైతుల కుటుంబాల్లో పండుగ చేసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్లో రాహుల్ గాంధీ ప్రకటించినట్లుగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని అన్నారు. 31 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు తెలంగాణ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. 15 ఆగస్టు, తేదీ వరకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి,ఇ తర మంత్రులకు రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు టై బెల్ట్ బోట్లు పంపిణీ



ప్రజాపక్షం/మోత్కూర్: ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యార్థులకు సహకరించేందుకు దాతలు ముందుకు రావాలని, యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జె లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం మోత్కూర్ ప్రాథమిక పాఠశాల( అంగడి బజారు) లో కీ.శే.రాపోలు శేషాద్రి జ్ఞాపకార్థం, వారి కుమారులు రాపోలు వెంకటే శ్వర్లు, 150 మంది పాఠశాల విద్యార్థులకు బూట్లు, టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ లక్ష్మీ నర్సింహా రెడ్డి హాజరై, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఐదుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తారు, అలాంటి వారికి దాతలు ముందుకొచ్చి, బూట్లు టై బెల్టులు అందించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కీ.శే. శేషాద్రి సతీమణి రాపోలు సుగుణమ్మ, రాపోలు స్వాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమీషనర్ శ్రీకాంత్, పాఠశాల చైర్మన్ జమీలా, రిటైర్డ్ ఉపాధ్యాయులు అవిశెట్టి అవిలిమల్లు, ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్‌రెడ్డి,ఉపాధ్యాయులుబి.హనుమంతు, కె.అరుణాదేవి, బి.లలిత,కె.సౌజన్య, జ్యోతి, అనిత, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపవాస దీక్ష

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : ఇల్లు లేని వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న భువనగిరి తహసిల్దార్ కార్యాలయం ముందు ఉపవాస దీక్ష సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి పట్టణం, మండల పరిధిలో గల ప్రభుత్వ మిగులు భూములను పంచాలని, మిగులు భూములలో ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ దీక్షను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభిస్తారని చెప్పారు. భువనగిరి పట్టణంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి రూపొందించిన రెండు వేల మంది అర్హులకు పట్టాలు ఇవ్వాలని, బొమ్మాయిపల్లిలో లేఅవుట్ చేసి స్థలాలు చూపించాలన్నారు. హనుమాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి 76 ఎకరాలలో అర్హులైన వారందరికీ ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బస్వాపురం గ్రామంలో 80 మందికి రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చిన వారందరికీ లేఅవుట్ చేసి స్థలం చూపించాలని కోరారు. భువనగిరిలో డబుల్ బెడ్ రూమ్ నిర్మించిన ఏరియాలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులను గృహప్రవేశం చేయించాలని, నయుం దౌర్జన్యంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను తిరిగి రైతులకు ఇచ్చే విధంగా సిట్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు పిలుపు

ప్రజాపక్షం/మోటకొండూర్: రామన్నపేటలోని ఎంఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 27, 28 తేదీలలో జరిగే సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు తెలిపారు .ఆయన గురువారం మండల కేంద్రంలో సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదని, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదని ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసర ధరలు పెంచుతూ కార్మికులను మరింత ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ఇన్చార్జి గోసంగి పరమేష్, భోగారం వీరస్వామి,హమాలి సంఘం నాయకులు తొండల సతీష్, మండల నాయకులు అమ్మన బోలు పాండు ,వంగపల్లి దయాకర్, ఆడేపు శ్రీధర్ ,వెంకటయ్య ,బొట్ల లక్ష్మీ నరసింహ, బిక్షపతి పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాలలో ఆకాశమే హద్దుగా ఎదగాలి

### జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: ఆడపిల్లలు అన్ని రంగాలలో ఆకాశమే హద్దుగా ఎదగాలనీ మంచి పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతను తగ్గించాలని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. బుధవారం ఆమె పోచంపల్లి మండలం జలాల్ పురంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాలలో బాగంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యం చేరుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించి అంగన్వాడి కేంద్రాలలో చేరిన ప్రీ స్కూల్ పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా సంక్షేమ కోరారు.తల్లులతో పిల్లలతో ఆమె మాట్లాడి ప్రీ స్కూల్ గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పిల్లలకు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టీచర్లకు సూచించారు. గ్రోత్ మేళాలో యస్ ఏఎం, ఎంఏఎంల గురించి తల్లులకు చెప్పారు. ఆట పాటల ద్వారా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆనందకర వాతావరణంలో పిల్లలకు విద్యనందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, బృంధం భార్గవి, నిఖిత, మనీషా, ప్రత్యేక అధికారి ఇందిర, మంగ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్బందులను పరిష్కరించడమే ధ్యేయం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: మన వార్డుకు మన చైర్మన్ కార్యక్రమంలో భాగంగా 20వ వార్డులో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు సందర్శించారు. వార్డులో ప్రజల ఇబ్బందులను పరిష్కరించడమే ధ్యేయంగా మన వార్డుకు మన చైర్మన్ కార్యక్రమం ద్వారా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ వంటి వ్యాధులు బాగా ప్రబలుతున్నాయని, ఇటువంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజనే యులు రెడ్డి, ఇంజనీర్ కొండలరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాదు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

ప్రజాపక్షం/సంస్థాన్నారాయణపురం: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తపాల శాఖలో ప్రవేశపె ట్టిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (డిసిడిపి) కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాల కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం లాభ దాయకమైన పలు రకాల పొదుపు పథకాలను ప్రవేశపెట్టిందని, వీటిని గ్రామీణ ప్రజలు ఉపయోగించుకొని లబ్ది పొందాలని, ఇందుకు గాను తేదీ 25వ తేదీ గురువారం ఉదయం 10.00 గంటలకు డిసిడిపి సమావేశంను రైతు వేదిక హాల్, జనగామ గ్రామం, నారాయణపురం మండలం, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేయనున్నట్లు సబ్ డివిజనల్ ఆఫీసర్ తెలిపారు. ఇందుకుగాను స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఉద్యోగులు, జనగామ, నారాయణపురం మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని యస్.రమేష్, సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్, నల్గొండ వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## అధిక సాంద్రత ప్రత్తి పంట పరిశీలన

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం: స్పెషల్ ప్రాజెక్టు ఆన్ కాటన్ లో భా గంగా 'అధిక సాంద్రత విధానం'లో సాగు చేస్తున్న ప్రత్తి పంటలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా.బి.అనీల్ కుమార్ మరియు శ్రీమతి కే.మమత, పరిశీలించారు. ఏరువాక కేంద్రం, భువనగిరి,రాశి కంపెనీ దాన్ ఫౌండేషన్ ప్రోత్సాహంతో న్యూమాటిక్ ప్లాంటర్ ద్వారా ప్రతినీ విత్తామని రైతులు తెలిపారు. ప్రత్తి పంటలను పరిశీలించి రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానంలో సమయానుకూలంగా తీసుకోవలసిన జాగ్రత్తలను,కాటన్ స్పెషల్ ప్రాజెక్టు ఐసిఏ ఆర్సిఐసిఆర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, లాభాలను వివరించారు.

## ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మృతుని కుటుంబానికి గ్రామస్తులు యువకులు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. పోచంపల్లి మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రత్నం శేఖర్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి చేయూత నిచ్చేందుకు బుధవారం ధర్మారెడ్డి పల్లి, సల్లోనిగూడెం గ్రామస్తులందరూ యువకులు కలిసి రూ.70 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి కాటం రాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సామ జంగారెడ్డి, కళ్లెం జంగారెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాద్గుల హరి బాబు,కనుకబోయిన భాస్కర్, కొమిరే విజయ్, బిజిలి పరమేష్, గుడుగుంట్ల మధు పాల్గొన్నారు.



# అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

### సిపిఎం నేతలు బీ.వెంకట్ జూలకంటి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** ప్రజల కోసం తమ ప్రాణాలనే పణంగా పెట్టిన పుట్టపాక అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను విస్తృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు బీ.వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో నిర్వహించిన సిపిఐ(ఎం) నాయకులు మర్రి నర్సిరెడ్డి, సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్యల 25వ వర్ధంతి సభలో నాయకులు మాట్లాడారు. నాయకులు అమరులై 25 ఏళ్లు గడిచిన ఇక్కడి కార్యకర్తలు వారి ఆశయ సాధనలో, ప్రజలు మమేకమై పనిచేయడం అభినందనీయమన్నారు. పుట్టపాక కామ్రేడ్స్ ఎర్ర జెండా ఔన్నత్యాన్ని పెంచే విధంగా పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.48 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ గత సంవత్సరంతో పోలిస్తే పెరిగినప్పటికీ పేదలకు ఉపయోగ పడే విధంగా లేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, దేశంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎర్ర జెండా పోరాటాలు ఎదుర్కోక తప్పదు అన్నారు. పేద ప్రజల పక్షాన నిజాయితీగా, నికరంగా పోరాడేది ఎర్ర జండా పార్టీలేనన్నారు. పుట్టపాక సీనియర్ నాయకులు దొంతగాని పెద్దలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి, పుట్టపాక మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, స్థానిక శాఖ కార్యదర్శి పిట్ట రాములు,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, పుట్టపాక మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు ఐత రాజు గాలయ్య, అమ

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి ఏఐఎస్ఎఫ్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కోంటున్నారన్నారు. మహిళల విద్యార్థులకు బాత్ రూమ్ శుభ్రంగా లేకపోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్నారు. లైబ్రరీ సౌకర్యాలు లేకపోవడం మూలంగా విద్యార్థుల అధ్యయనంతో పాటు వారి భవిష్యత్ పైన కూడా ప్రభావం పడుతుందని అన్నారు. పాఠశాలలో పారిశుద్ధ కార్మికులు లేకపోవడం మూలంగా పాఠశాల ఆవరణమంతా శుభ్రంగా లేకపోవడం, మంచినీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో వైరల్ ఫీవర్‌తో పాటు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. చాలా పాఠశాలలో పురాతన భవనాలు కుంగి పోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పాఠశాలలు మార్చడం జరుగుతుదని మూలంగా అనేకమంది విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కోల్పోతున్నారు. కావున తక్షణమే సొంత భవనాలను నిర్మించాలని, అదే విధంగా అనేక పాఠశాలలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ కొరత ఉందన్నారు. కావున తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్‌గా ఈ సమస్యలన్నీ తీరేవరకు విద్యార్థులకు సరైన విద్య నాణ్యతతో కూడిన సదుపాయాలు కల్పించేంత వరకు పోరాటం కొనసాగుతుందని వారు అన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ కళాశాల బాలుర వసతి గృహంలను సందర్శించి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్లో మిస్ చార్జీలను విడుదల చేయాలని మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కంబాల నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నియంత్రణ సామాజిక బాధ్యత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పోచంపల్లి ఎస్సై కే.భాస్కర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ముక్తాపురం గ్రామంలో బుధవారం ఆయన యాంటీ డ్రగ్స్ సైబర్ క్రైమ్ చైన్ స్నాచింగ్ డయల్ 100 మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉన్నప్పుడే వీటన్నింటిని అరికట్టవచ్చని తెలిపారు.ప్రజల భాగస్వామ్యం తోడైతే డ్రగ్స్ రహిత సమాజాన్ని తయారు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ శ్రీను, రాజశేఖర్, వినోద్ కుమార్, వెంకటేష్, పాల్గొన్నారు.



## వర్షం కురవాలని గౌస్‌నగర్‌లో బతుకమ్మ ఆట



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో వర్షాలు కురవాలని కోరుతు బుధవారం బస్టాండ్ వద్ద బతుకమ్మ ఆడారు. ఇటీవల కాలంలో ముసురు వర్షం పడినప్పటికీ రైతులకు లాభం లేకుండా పోయింది. వర్షాలు అనుకున్నంతగా పడకపోవడంతో బోరు బావులు వట్టిపోతున్నాయని , వర్షాలు సమృద్ధి కురవాలని కోరుతూ మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మహిళలు భూషబోయిన లింగమ్మ, రాగిరి బాలమ్మ, వడ్డే బోయిన బుచ్చమ్మ, గడసందుల కలమ్మ, వడ్డేపోయిన మల్లమ్మ, పాక ఐలమ్మ, సయ్యద్ కతీజ, గదసందుల లక్ష్మి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్‌కె గార్డెన్‌లో అక్రమ కట్టడాలు

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం మున్సిపల్ అధికారులు నాళాకు దూరంగా కొంత స్థలాన్ని వదిలి ఇంటి నిర్మాణం చేపట్టాలే అనుమతులు ఇవ్వాల్సి ఉంది. కాని ఇవేవి పట్టించుకోకుండానే నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రధాన నాళా 30ఫీట్ల వెడల్పులో ఉందని నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. రోజు రోజుకు ఇండ్ల నిర్మాణాలు పెరుగుతుండడంతో కబ్జాకు గురై కుదించుకు పోతుంది. మెడికల్ కళాశాల ఎదురుగా ఓ వ్యక్తి మున్సిపాలిటి నుండి ఏలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. పత్రికల్లో వార్త కథనాలు వచ్చిన తరువాత పనులను తాత్కాలికంగా నిలిపి వేశారు. ఈ అక్రమ కట్టడాల వల్ల వర్షాలు బాగాపడి వరదలు వచ్చినప్పుడు నాళా ఉప్పొంగి వరద నీరు ఇండ్లలోకి చేరి ఆ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నాళా పరివాహక ప్రాంతం అంత కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఆర్‌డిఆర్ మార్నింగ్ వాక్‌తో వెలుగులోకి మున్సిపల్ అధికారులపై ఆగ్రహం

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 27వ వార్డులోని ఆర్‌కె గార్డెన్‌లో పర్యటించారు. నాళా పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన దాని వెంట చేపట్టిన గృహ నిర్మాణాలను చూసి ఒక్కింత ఆశ్చర్యపోయారు.

నూతనంగా ఒకరు నాళా భూమి కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టడం కంటపడింది. దీంతో ఆయన అక్కడే ఉన్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై ఈ అక్రమ కట్టడాలు ఏమిటని ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాళాను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేస్తే వరద నీరు ఎటు వెళ్తుందంటూ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ ప్రాంతాన్ని సందర్శించి అక్రమ కట్టడాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారుల వివరణ

నాళాపై అక్రమ కట్టడాల విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శశికుమార్‌ను వివరణ కోరగా తాము ఆ ఇంటి నిర్మాణానికి ఏలాంటి అనుమతి ఇవ్వలేదని చెప్పారు. కొంత మంది ప్రజాప్రతినిధులు తమపై వత్తిడి తేవడంతో ఏమి చేయలేకపోతున్నామని తెలిపారు. నాళా పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడితే నీటి పారుదల శాఖ అధికారులతో ముందుగా ఎన్‌ఓసి తీసుకుంటేనే అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు.

## ఈనెల 27న గురుకుల్ కళాశాల స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయ సంస్థలచే నడపబడుచున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్లో దరఖాస్తు చేసుకునే బాలికల కోసం స్పాట్ అడ్మిషన్లు ఈనెల 27న రెసిడెన్షియల్ గురుకుల కళాశాల బీబీనగర్ యందు ఉదయం 10 గంటలకు అడ్మిషన్లు జరుగుతాయని రంగారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ విఎస్ విద్యారాణి తెలిపారు. 202425 సంవత్సరంలో 10వ తరగతి పాస్ అయి గ్రామీణ విద్యార్థినిలకు 1,50,000, పట్టణ విద్యార్థులకు రెండు లక్షల వరకు ఆదాయపరిమితి ఉండాలని కుల ఆదాయ సర్టిఫికెట్లతో పాటు కళాశాలలో హాజరుకావాలని కోరారు.

## సాగుభూముల్లో పోలీస్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయొద్దు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** అసైన్మెంట్ రైతుల సాగు భూముల్లో పోలీస్ బెటా లియన్ ఏర్పాటు చేయొద్దని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ,వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి.వెం కట్ అన్నారు. ప్రభుత్వం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పోలీస్ శిక్షణ శిబిరం సర్వేనెంబర్ 255 భూములను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం యువజన సంఘాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత రైతులతో మాట్లాడారు. బాధిత రైతుల పక్షాన సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం /యాదగిరిగుట్ట:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తిని రాజు తన గ్రామంలో ఇటీవల మరణించిన గడ్డమీది ఐలమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ కర్ణాకర్, శంకు సత్తయ్య, నలమాస రాములు, గడ్డమీద సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి మహిళామోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా శామకుర చిత్రలేఖ

**ఆత్మకూర్ (యం):** మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలుగా నియమకం అయ్యారు. ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు. బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయ ని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు. నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్‌కి, బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్రకి, బిజేపి ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్‌కి, జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు









**సూర్యాపేట:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహి ంచారు. ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు, గండూరి ప్రకాష్, నిమ్మల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా కెటిఆర్ ఎన్నో పరిశ్రమలను తీసుకవచ్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్లు నిమ్మల శ్రవంతిశ్రీనివాస్, మడిపల్లి విక్రం, మాజీ జెడ్‌పిటిసి జీడి భిక్షం, మాజీ ఎంపిపి నెమ్మాది భిక్షం, నాయకులు గండూరి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌లో:** బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వ హించారు. సీనియర్ నాయకులు డా.కె.ఎల్.ఎన్.రెడ్డి, మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి అబ్దుల్‌నభీ, మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి, అన్నెం శిరీషకొండారెడ్డి, పత్తిపాటి రమ్యానాగరాజు,గల్లా సైదులు,అద్దంకి సైదేశ్వరరావు,పచ్చిపాల ఉపేందర్ యాదవ్, చింతకాయల మల్లయ్య, పారేపల్లి నరసింహారావు, చంద్రమౌళి,సుందరయ్య, నరసింహారావు,శ్రీను,నయీమ్, సత్యనారాయణ, నరసింహారావు, నాగరాజు,మధు,మల్లేష్, అఖిల్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్లలో:** పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, పట్టణ కార్యదర్శి చిత్తలూరు సైదలు,రాపోలు నవీన్,కౌన్సిలర్ తాళ్లూరి సాయిరాం, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ,అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఇనుపాల పిచ్చిరెడ్డి,ఇంజమూరి రాజేష్, ఇంజమూరి రాములు, వెంకటేశ్వర్లు,బషీర్ పాల్గొన్నారు.

**తుంగతుర్తి:** బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు,మాజీ ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానులు నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కేక్‌కట్ చేశారు.ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గాజుల యాద గిరి, మల్లేపాక వెంకన్న, గునిగంటి యాదగిరి, తెడ్డు హరిబాబు, సోమయ్య,మట్టిపెల్లి వెంకట్, నాగునాయక్, నరేష్‌నాయక్, గోపగాని శ్రీనివాస్,కృష్ణ,వెంకటనర్సు,సింహాద్రి,తడకమళ్ల రవికుమార్,పుల్లూరు పరుశురాములు, నాగమల్లుయాదవ్, గోపగాని వెంకన్న,లతిబ్,మహేందర్ పాల్గొన్నారు.

**మిర్యాలగూడ:** పట్టణంలోని రెడ్డికాలనీలోగల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీరంగంలో కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కింద న్నారు. రాబోయే కాలంలో కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, బైరం సంపత్, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు లలితహాతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్ పాల్గొన్నారు.

**దేవరకొండ :** తెలంగాణ ఐటికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజా సేవలో సేవ కొనసాగాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో మాజీ మంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుభాష్, రాజవర్ధన్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, విద్యాసాగర్‌రావు, బాలయ్య, రాజు, లోక్యనాయక్, రాములు, సత్యనారాయణ, ఇద్దయ్య, మురళి, బాలు, జానీబాబా, లింగం, ఎల్లేష్, రవి, నవీన్, సత్యనారి, సత్తార్, లక్ష్మ ణ్, మధు, వెంకటేష్ దస్రు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**డిండి:** నవతరం నాయకుడు, ప్రత్యర్థులకు అందని చాణిక్యుడు, రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం మండల కేంద్రంలో భారాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిమోని శ్రీనివాస్, నాయకులు తండు చంద్రయ్య, సురేష్, రషీద్, నిరంజన్, పీర్ మహ్మద్, బాసిత్, జయవర్ధన్, శ్రీశైలం, ఐలేష్, కరుణాకర్, మోహినోద్దీన్, రెనయ్య, జహంగీర్, అన్వర్, దేవేందర్, హుస్సేని, పాల్గొన్నారు.

**చండూరు :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను పురష్కరించుకొని చండూరు మున్సిపల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కేక్ కట్‌చేసి బాణాసంచ కాల్చి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చండూరు పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మాజీ ఎంపిపి తోకల వెంకన్న, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, నాయకులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, బొడ్డు సతీష్, సుదర్శన్, వెంకన్న, ఇడికోజు నాగరాజు, పున్న సైదులు, గండూరి నగేష్, ఇరిగి రామకృష్ణ , రాపోలు జగదీష్, పాల్గొన్నారు.

**మునుగోడులో:** మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదినం సందర్భంగా బుధవారం మునుగోడు మండల కేం ద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ ఘనంగా నిర్వ హించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్,పోలగోని సైదులు, ఈద శరత్ బాబు మీర్యాల బీరప్ప,మారగోని అంజయ్య, మేకల శ్రనివాసరెడ్డి, మాదారగోని పరమేష్, గజ్జల బాలరాజు,యాడవెల్లి సురేష్, ఐతగోని విజయ్, దోటి కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. కెటిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టి, వృద్ధులకు పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, నట్వ గిరిధర్, వింజమూరి రవి, విజయ్‌ప్రసాద్, కొండల్‌నాయక్, అశోక్, రామారావు, బుచ్చిరెడ్డి, శంకర్, ఆంజనేయులు, మాంత్య పాల్గొన్నారు.

**గుర్రంపోడు:** మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించకున్నారు. బాణాసంచా కల్చి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో రాజేష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సైదిరెడ్డి, నాగిరెడ్డి, మల్లేష్, కృష్ణగౌడ్, శ్రీనివాస్, రమేష్, సిరాజ్, శ్రీనివాస్‌చారి, మల్లేష్, నాగార్జున్, జహీర్, పాల్గొన్నారు.

**చందంపేటలో:** యువతకు మార్గ నిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్ అభివృద్ధిలో రాష్ట్రానికి వన్నె తెస్తూ దేశంలో అగ్రస్థానంలో రాష్ట్రం తెలంగాణ ఐటికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న కేటీఆర్ చిరకాలం ప్రజా సేవలో సేవ కొనసాగాలని బిఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని పోలేపల్లి ఎక్స్‌రోడ్డులో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు తరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ పెద్దులు, రాఘవేందర్, నాగరాజు, రాంబాబు, ప్రవీన్‌కుమార్, నరసింహా, శ్రీను, లక్ష్మ య్యా, నవీన్, మధు పాల్గొన్నారు.

**తిరుమలగిరిసాగర్ :** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడు కలను బుధవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మక్క సారలమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నెల్లికల్ అర్బన్ పార్కులో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు , మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకపోతుల కార్తీక్ గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాసిం, చింతల పాలెం ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, నెల్లికల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బ రమేష్, గోడుమడక యూత్ అధ్యక్షులు వీరబోయిన రామరాజు, గొడుమడక సర్పంచ్ సలహాదారు వీరబోయిన మల్లికార్జున్ కడారి ఆంజనేయులు ఆలయపూజరులు పాల్గొన్నారు.

**నార్కట్ పల్లిలో:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన సందర్భంగా నార్కట్ పల్లి మండల కేంద్రంలో జరిగిన జన్మదిన వేడుకలకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కటింగ్ చేసి కెటిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడంలో కెటిఆర్ ఎప్పుడూ ముందుంటారన్నారు. ఆపద వచ్చిందని ఒక్క ట్వీట్ చేస్తే అర్ధరాత్రి కూడా స్పందించే మానవతావాది కెటిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చెరువుగట్టు మాజీ ఎంపీటీసీలు దుబ్బాక శ్రీధర్,రాజిరెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్లు అశోక్ రెడ్డి, మల్గా బాలకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్‌లో:**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు పుట్టిన రోజు వేడుకలను చౌటుప్పల్‌లోని పైలాన్ వద్ద బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మునిసిపల్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్, నాయకులు యాట యోగానందం, తదితరులు పాల్గొన్నారు.

**–ఎపిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో:** చౌటుప్పల్‌లోని ఆకాష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహంచారు. ప్రకృతి పరిరక్షణ సంకల్పంతో మొక్కలు నాటారు. చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపీణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్‌రెడ్డి, యూత్ నాయకులు గంజి విజయ్‌కుమార్, రాజు,ఈశ్వర్, వినోద్, నరేష్, కృష్ణ, విష్ణు,శివ,మధు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరులో:** మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపెల్లి మహేంద్రనాద్, మాజీ ఎంపిపి దర్శనాల అంజయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరాముల అయోధ్య, టౌన్ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, మండల నాయకులు పాల్గొన్నారు.

**మోత్కూర్‌లో:**మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు బుధవారం మోత్కూరు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు తీపిరెడ్డి మెగారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బశిపాక లక్ష్మి , మునిసిపల్ ప్రధాన కార్యదర్శి, గజ్జి మల్లేష్, మండల మహిళా అధ్యక్షరాలు మల్లం అనిత, మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, జిల్లా నాయకురాలు తదతరులు పాల్గొన్నారు.

**మోటకొండూర్‌లో :**

బిఆర్ఎస్ తెలంగాణ కార్యనిర్వాహణ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్ ) పుట్టి న రోజు సందర్భంగా యూత్ అధ్యక్షులు బోట్ల మహేష్ ఆధ్వర్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘ నంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సెక్రెటరీ జనరల్ సిరబోయిన నర్సింగ్ యాదవ్, మోటకొండూర్ మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు యండి బురాన్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, మండల యూత్ కోశాధికారి భూమండ్ల పరశురాములు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

**మోటకొండూర్:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటి రామారావుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**రామన్నపేటలో:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, స్తానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బందెల రా ములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, సాల్వేరు అశోక్, రేఖా యాదయ్య, పున్నా వెంకటేష్, ఎండి.ఆమీర్, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, రామిని లక్ష్మ ణ్, లవణం రాము, బాలగోని శివ, బొడ్డు అల్లయ్య, ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్, రాజు, నరసింహా, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, విక్రమ్, రాఘవరెడ్డి, మల్లేశం, సైదులు, రవీందర్, నరేష్, రమేష్‌సురేష్, రేహాన్, గణేష్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.